

మెదడుకు మేత.. చేస్తారా?

# కరెంట్ మీటర్

**1** మనుషులను శుభ్రం చేసే వాషింగ్ మెషీన్ ఇటీవల వార్తల్లో నిలిచింది. దీనిని రూపొందించిన సంస్థ ఏది?

**2** ప్రపంచంలోనే అరుదుగా కనిపించే ఓ పక్షి.. మహబూబాబాద్ జిల్లాలోని భీమునిపాదం జలపాతం దగ్గర ఓ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ కెమెరాకు చిక్కింది. ఆ పక్షి పేరేంటి?

**3** శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో విహరించే ‘శికారా’ చెక్క పడవలను తమ యాప్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయాన్ని కల్పించిన సంస్థ ఏది?

**4** హైదరాబాద్ చరిత్రలో అంతర్భాగమైన ఓ భవనం.. జాతీయ స్థాయి మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ విభాగంలో ‘ట్రేడ్‌మార్క్’ పొందనున్నది. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఈ ఘనత సాధించనున్న ఆ భవనం ఏది?

**5** రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్లినిక్‌ల పేరేంటి?

**6** సూర్యుడి వెలుపలి వలయమైన ‘కరోనా’పై లోతైన పరిశోధనలు చేయడానికి ఐరోపా అంతరిక్ష సంస్థ ఇటీవల ఓ వినూత్న ప్రయోగం చేపట్టింది. ఆ ప్రయోగాన్ని ఏమని పిలుస్తున్నారు?

**7** సైబర్ నేరగాళ్లు తెరుస్తున్న ‘మ్యూల్ అకౌంట్స్’ను ఏరివేయడమే లక్ష్యంగా ఆర్బీఐ ఆవిష్కరించిన ఏఐ మోడల్ ఏది?

**8** భోపాల్ నగరాన్ని మృత్యుదిబ్బగా మార్చిన ‘గ్యాస్ దుర్ఘటన’కు ఇటీవలే 40 ఏళ్లు పూర్తయ్యాయి. ఏ కర్మాగారం నుంచి గ్యాస్ లీకై.. వేల మంది మరణాలకు కారణమైంది?

**9** టీ20ల్లో 40 బంతుల్లోపు రెండు శతకాలు సాధించిన తొలి ఆటగాడిగా తాజాగా రికార్డు సృష్టించిన యువ క్రికెటర్ ఎవరు?

**10** భారత అమ్ముల పొదిలోకి ఓ సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆ అధునాతన సెల్ఫ్ డిస్ట్రాయ్ డ్రోన్ ఏది?


















## జవాబులు

1. సైన్స్ కో (జపాన్)
2. స్కేలీ థ్రష్
3. ఉబర్
4. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల భవనం
5. మైత్రి ట్రాన్స్ క్లినిక్స్
6. ప్రోబా – 3
7. మ్యూల్ హంటర్.ఏఐ
8. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ
9. ఉర్విల్ పటేల్ (గుజరాత్)
10. నాగాస్త్ర-1